సాహిత్య వ్యాసాలు



# సాహిత్య సందర్భం సమకాలీన స్పందన

డా॥ అమ్మంగి వేణుగోపాల్

# సాహిత్య సందర్భం
# సమకాలీన స్పందన

(సాహిత్య వ్యాసాలు)


## డాక్టర్ అమ్మంగి వేణుగోపాల్



జయమిత్ర

సాహిత్య సాంస్కృతిక వేదిక

హైదరాబాదు

**Saahitya Sandarbham**
**Samakaaleena Spandana**
(Literary context - contemporary response)

Literary essays

*by* **: Dr. Ammangi Venugopal**

© : Author

*Cover Design by:* Ramana G.V.

First Edition : **2012**

Price : Rs. **225/-**

For Copies : Dr. Ammangi Venugopal
11-9-317, Laxminagar,
Road No. 4, Kothapet,
Hyderabad-500 035
Cell: 9441054637

&

Navodaya book House, Hyderabad.
Visalandhra Publishing House, Hyderabad
and all other branches.
Prajasakthi Book House, Hyderabad.

Printed at : Karshak Art Printers
Vidyanagar, O.U. Road.
Hyderabad - 500044

# సూచిక


| | | | |
|---|---|---|---|
| 1. | నీడను విడిచి వెళ్ళిన చెట్టు కాళోజీ | ... | 9 |
| 2. | భావితరాల సమకాలికుడు గురజాడ | ... | 14 |
| 3. | స్త్రీకి అగ్రస్థానమిచ్చిన కథకుడు సురవరం | ... | 18 |
| 4. | ఒక సాహితీ శతాబ్దం కుటుంబరావు | ... | 22 |
| 5. | అతడు దాశరథి | ... | 27 |
| 6. | మహాప్రస్థానం: వస్తుశిల్పాలు | ... | 31 |
| 7. | కాలగర్భంలోని కవిహృదయం బిరుదురాజు | ... | 35 |
| 8. | భాషాక్షేత్రంలో క్రియాశీలి భద్రిరాజు | ... | 39 |
| 9. | ఎల్లలెరుగని వేమన | ... | 42 |
| 10. | కవిగా వి.వి. | ... | 46 |
| 11. | బహిరంతరాలలో 'గాలివాన' | ... | 50 |
| 12. | అపరిచిత ప్రపంచం | ... | 53 |
| 13. | మనోయాత్ర | ... | 56 |
| 14. | అతనికి జీవితమంటే కొత్తమజిలీ! | ... | 64 |
| 15. | పొరలకింది ప్రాణ స్పందనలు | ... | 67 |
| 16. | సాహిత్య గోదావరి శ్రీపాద | ... | 72 |
| 17. | మూడు మాండలికాల గుండె చప్పుళ్ళు | ... | 75 |
| 18. | తొలినాటి తెలుగు కథానికల కథ | ... | 79 |
| 19. | తెలంగాణ రచయిత్రుల కథానికలు అల్లుకున్న ఆకాశ పందిళ్ళు | ... | 83 |
| 20. | ఆయుధం ఒక్కటి-యుద్ధాలు అనేకం | ... | 87 |
| 21. | దిక్కులేనివాళ్ళ దిక్చూచి కన్నబిరాన్ | ... | 91 |
| 22. | త్రిపురనేని గోపీచంద్ మజిలీలు, మైలురాళ్ళు | ... | 94 |
| 23. | తెలంగాణ సాహిత్య చరిత్రకు రోడ్ మ్యాప్ | ... | 98 |

| | | | |
|---|---|---|---|
| 24. | రెండుపాయల జీవనది శీలావీర్రాజు | ... | 102 |
| 25. | పశుప్రవృత్తి ఏమైనా 'మునెమ్మ'ది వాత్సల్యమే | ... | 106 |
| 26. | విమర్శకుడిగా బాలగోపాల్ | ... | 110 |
| 27. | 'సంతాపవస్త్రం ధరించిన కాళరాత్రి'లో కూడా సౌందర్యాన్ని దర్శించిన ఇక్బాల్ | ... | 114 |
| 28. | సదాశివ ప్రశస్తి | ... | 119 |
| 29. | మేల్కొన్న మనుషులే చరిత్ర సృష్టిస్తారు | ... | 123 |
| 30. | కథగా మిగిలిపోయిన తిరుపతయ్య | ... | 127 |
| 31. | దాచేస్తే దాగని సత్యాలను చరిత్రతో పంచుకున్న సాహిత్య సభలు | ... | 131 |
| 32. | ఒక మనస్వి అంతరంగ చిత్రాలు | ... | 135 |
| 33. | పాలపుంతలు తొక్కిన నవల పథేర్ పాంచాలీ | ... | 139 |
| 34. | 'దిక్చూచి'కి స్వాగతం | ... | 142 |
| 35. | చలం లేఖిని | ... | 145 |
| 36. | రెండు స్వీయచరిత్రల ఆత్మ | ... | 148 |
| 37. | పాఠకుణ్ణి పాత్రను చేసే సృజనశక్తి అల్లం రాజయ్య | ... | 152 |
| 38. | వ్యక్తిత్వ సాధనలో ఆధునిక స్త్రీ | ... | 156 |
| 39. | నిత్యయాత్రికుని సత్యాన్వేషణ | ... | 160 |
| 40. | మరణమొక అసందర్భం | ... | 163 |
| 41. | శాస్త్ర సాహిత్యాల తరాజు | ... | 167 |
| 42. | వైరుధ్యాలమధ్య దీపం వెలిగించిన పెన్నా | ... | 171 |
| 43. | జీవితాన్ని సాహిత్యం చేసిన కమలాదాస్ | ... | 174 |
| 44. | లక్ష్యశుద్ధి ఉన్న రచయిత | ... | 178 |
| 45. | చరిత్ర పుటలో ఒక బాలుడు | ... | 181 |
| 46. | సురవరం వారి మిత్రులు | ... | 185 |
| 47. | వ్యధార్త జీవిత యథార్థ దృశ్యం | ... | 189 |
| 48. | ప్రజల సన్నిధిలో పరిశోధకుల పెన్నిధి | ... | 193 |
| 49. | తన కథానికల్లో గోపీచంద్ | ... | 197 |

| | | | |
|---|---|---|---|
| 50. | ముక్కలైన మనసుకు అక్షరరూపం | ... | 200 |
| 51. | అభ్యుదయ సాహిత్యశక్తి రారా | ... | 204 |
| 52. | ఆధునిక మేధకు నిలువుటద్దం | ... | 208 |
| 53. | జ్ఞానపద వీధుల్లో 'వేసటే లేని వెర్రి అన్వేషణమ్ము' | ... | 211 |
| 54. | స్త్రీ యాత్రికులు | ... | 215 |
| 55. | కవిగా పుట్టి కవిగా జీవించినవాడు 'మో' | ... | 219 |
| 56. | కొమ్మను విల్లమ్ములు చేసినవాడు | ... | 223 |
| 57. | స్త్రీ దళితవాదాల సంగమం | ... | 226 |
| 58. | 'నెలనెలా వెన్నెల' రేడు | ... | 229 |
| 59. | నడిఎండలో వెన్నెలపాట | ... | 232 |
| 60. | నిరాడంబర కథకుడు | ... | 235 |
| 61. | మరుపురాని మనీషి | ... | 238 |
| 62. | కవలపిల్లల తల్లి హైదరాబాద్! | ... | 242 |
| 63. | పునాదిరాళ్ళు | ... | 245 |
| 64. | గోపీచంద్ రచనల్లో హాస్యం | ... | 248 |
| 65. | నామవాచకాన్ని సర్వనామం చేసినవాడు | ... | 251 |
| 66. | విలక్షణ వీక్షణం | ... | 255 |
| 67. | గోలకొండ వజ్రం రామదాసు | ... | 258 |
| 68. | సాహసి కాళోజీకి ఘననివాళి | ... | 262 |
| 69. | కొత్త గోలకొండ కవుల సంచికలు | ... | 265 |
| 70. | మునుముందుకే 'మునుం' | ... | 275 |
| 71. | తెలంగాణ 'జులూస్' | ... | 279 |
| 72. | ఊపిరికి ఊపిరి పోరుపాటల రాపిడి గద్దర్ | ... | 291 |
| 73. | సవ్యసాచి సదాశివ | ... | 300 |
| 74. | ఒక జీవనది చెక్కిన అక్షరాలు | ... | 304 |
| 75. | భాషా సంస్కృతులు- భద్రిరాజు | ... | 308 |
| 76. | సంగీత-సాహిత్యాల వారధి, సారధి | ... | 312 |
| 77. | 'స్వరలయల' ముచ్చట్లు సదాశివ అక్షరాలు | ... | 316 |

| | | | |
|---|---|---|---|
| 78. | సంగీత సంస్కృతికి నీరాజనం సదాశివ 'స్వరలయలు' | ... | 320 |
| 79. | ముస్లిం బతుకుల ముంగిలి | ... | 324 |
| 80. | సంచలనం సృష్టించిన కవిరాజు నాటకాలు | ... | 327 |
| 81. | ఎలనాగ కవితాశక్తి | ... | 331 |
| 82. | ఆత్మకథల వెలుగులో తెలంగాణ | ... | 341 |
| 83. | కృష్ణానది ఒడ్డున కళానిధి | ... | 345 |
| 84. | చెకుముకి రవ్వలు | ... | 349 |
| 85. | కవిత్వంలో సూర్యాగ్ని | ... | 356 |
| 86. | సత్యాన్వేషి సంగనభట్ల | ... | 359 |
| 87. | జీవితకాల కృషికి నిలువుటద్దం | ... | 363 |
| 88. | జ్ఞానసముద్రాలు | ... | 366 |
| 89. | ఒక అరుదైన గ్రంథం గూర్చి | ... | 370 |

# బతుకు కాగితం మీద

ప్రపంచీకరణలో- ఒకప్పటి ప్రేమైక బంధాల గాఢత తగ్గిపోయి, విలువలు అవసరాలై మసకబారిన తర్వాత అక్షరాల లోకమొకటే నక్షత్రాల చెట్టుగా కనిపిస్తున్నది. కాలం-పల్లెటూళ్ళో ఎండిన పంట, నగరం జంగల్ లో క్రూరమృగం. సమూహం నుంచి, సమాజం నుంచి విడదీసి వ్యక్తిని ఏకవచనం చేయటమే ఏకధ్రువప్రపంచ లక్ష్యం. దాని ఉక్కుపిడికిట్లో రాజ్యాలే బందీలైనప్పుడు వ్యక్తి ఎంత? ప్రేమించే నైసర్గికాలన్నీ కళతప్పినప్పుడు మనిషి లోపటా బయటా విలోమ వెన్నెలే కాస్తుంది. ఇది తప్పించుకోలేని మహాజూదం. వేగం మనల్ని మరమనుషుల్ని చేసింది.

అభివృద్ధిపేరుతో ఒక విలయం, ఒక విధ్వంసం. ఫలితంగా ఇనుపరెక్కల పహరాలో ప్రపంచవ్యాప్తంగా ఒక అసమ సమాజం విస్తరిస్తున్నది. భరోసా కావచ్చు, భ్రాంతి కావచ్చు; కలకావచ్చు-కల్ల కావచ్చు. సాహిత్యాన్ని ఒక కంట, విజ్ఞాన శాస్త్రాన్ని మరోకంట చూస్తూ విశ్వసిస్తూ జీవించవచ్చుననిపిస్తుంది. కళలూ, సమాజశాస్త్రాలు ఇంకా మనిషి వైపు ఉన్నాయనిపిస్తుంది. కొంతలో కొంత సామ్రాజ్యవాదం గుప్పిట్లోకి ఇవి పోలేదని కాదు. కాని సాహిత్యమూ, విజ్ఞానశాస్త్రమూ అద్భుతమైన సృజనశక్తులు. మానసిక సంస్కారాన్ని, ప్రజలు ఒకటయ్యే శక్తిని ఇచ్చి తీరుతాయి.

అందుకే, ఆ నమ్మకంతోనే-

నేను జీవితం మార్జిన్‌లో రాసుకున్న రెండక్షరాలు కవిత్వం. మరో రెండక్షరాలు మీ చేతుల్లో వున్న ఈ సాహిత్య వ్యాసాలు.

... ... ...

అరుదైన వ్యక్తిత్వాల విషయం వదిలేస్తే అధికసంఖ్యాకులకు సాహిత్యం జీవితం ఒకటి కాదు. నేను చూసిన మేరలో ఒకరిద్దర్ని వదిలేస్తే తెలుగు రచయితలకు సామాన్యుడే నాయకుడు. వాస్తవ జీవితమే వస్తువు. గురజాడ, సురవరం ప్రతాపరెడ్డి వేసిన పునాదులమీదే సమకాలీన అస్తిత్వ సాహిత్యం వెలిసింది. అయితే సాధన, అధ్యయనం కొరవడటం మూలంగా అన్ని ప్రక్రియల్లో శిల్పశక్తి కొరవడింది. దీంతో సాహిత్యం కళాత్మకతను కొంతవరకు కోల్పోయింది.

ప్రపంచీకరణ విపరిణామాలకు సీమ తెలంగాణ రచయితలు స్పందించి రాసిన సాహిత్యం గొప్పది. రైతు, కుటుంబం, ఊరు చుట్టూ ఒక పక్షిలాగా తిరిగింది ఈ సాహిత్యం. 2000 సంవత్సరం నుంచి తెలంగాణ ఉద్యమానికి స్పందిస్తూ కవులు రాసిన కవిత్వం, తెలుగు సాహిత్యంలోనే కాదు జాతీయస్థాయిలో కూడా ఒక ప్రత్యేక అధ్యాయం. కవిత్వ ప్రక్రియల్లో వచన కవిత మరింత స్థిరపడింది. పాట కొత్త రెక్కలు కట్టుకుని ఎగిరింది. నవల, నాటకం వెనకబడ్డాయి. నేను రాసిన వ్యాసాల్లో వ్యక్తమైన సానుకూల దృష్టి నా స్పందనలో భాగమే.

**- అమ్మంగి వేణుగోపాల్**

# కృతజ్ఞతలు

'సాహిత్య సందర్భం- సమకాలీన స్పందన'లోని వ్యాసాలలో సింహభాగం 'సూర్య' దినపత్రిక సాహిత్యానుబంధం 'అక్షర'లో అచ్చయినవే. చిరకాల మిత్రులు, సీనియర్ పాత్రికేయులు జి. శ్రీరామమూర్తి గారి ప్రోత్సాహ ప్రోద్బలాల మూలంగానే రెండు సంవత్సరాలకు పైగా 'దస్తూరి' కాలమ్ నిర్వహించ గలిగాను. వారికి నా ప్రత్యేక కృతజ్ఞతలు.

ఇతర వ్యాసాలు ఆంధ్రజ్యోతి, ఆంధ్రభూమి, వార్త, నమస్తే తెలంగాణ, పాలపిట్ట, నేటినిజం మొ॥న పత్రికలలో వచ్చాయి. సంపాదకులకు ధన్యవాదాలు.

ప్రముఖ దర్శక నిర్మాత బి. నరసింగరావు గారికి,

ప్రాచ్యలిఖిత గ్రంథాలయం, పరిశోధనాలయం పూర్వ సంచాలకులు ఆచార్య జయధీర్ తిరుమలరావు గారికి,

'జయమిత్ర' సాహిత్య సాంస్కృతిక వేదిక మిత్రులకు,

రమణజీవి గారికి, ప్రెస్సువారికి,

కుటుంబ సభ్యులకు,

నా ధన్యవాదాలు.

*- రచయిత*

# నీడను విడిచి వెళ్ళిన చెట్టు కాళోజీ

కాళోజీ గుండె ఒక చెరువు. ఈ చెరువు నుండే కన్నీరు ఊటగా పారి ప్రజల కార్యక్షేత్రాన్ని పండించింది. అందుకే కాళోజీ అంటే కన్నీరు. వారు కొన్ని దశాబ్దాలుగా ఒకే ఊపిరితిత్తితో బతికిన సంగతి సన్నిహితులకు తెలుసు. మరి రెండో ఊపిరితిత్తి? అది తెలంగాణ! ఇదే అందరి ఆశలకు ఊపిరిపోస్తూ వచ్చింది. అందుకే కాళోజీ తెలంగాణా ఊపిరి. ప్రజలకు అనుకూలంగా ఉన్న ప్రతి ఉద్యమానికి, పౌరహక్కులకు సంబంధించిన ప్రతి కార్యక్రమానికి వారు వెన్నెముకగా నిలిచారు. అందుకే కాళోజీ ప్రజల ఆశయాల ఆధార స్తంభం. తన పార్థివ శరీరాన్ని వరంగల్లు ఎం.జి.ఎం. మెడికల్ కాలేజీకి రాసిచ్చారు. వాళ్ళ నివేదికల్లో ఈ గుండె, ఊపిరితిత్తి, వెన్నెముకల ప్రస్తావన ఉండకపోవచ్చు. తన భావాలకే కాదు, శరీరానికి కూడా మరణం లేదని నిరూపించిన వ్యక్తి, శక్తి కాళోజీ.

కాళోజీ వ్యక్తిత్వం ఆశ్చర్యం కలిగిస్తుంది. ప్రాంతీయతత్వాన్ని అణువణువునా జీర్ణించుకున్న విశ్వమానవుడాయన! 'సామాన్యులలో అతి సామాన్యుడు, ఉన్నతులలో అత్యున్నతుడు అయిన వ్యక్తే మహాత్ము'డని ఎవరైనా నిర్వచిస్తే కాళోజీని మించిన మహాత్ముడు లేడు. కాళోజీలోని ఉరకలువేసే ఉద్యమస్ఫూర్తి, పదవీ రాజకీయాలకు దూరంగా ఉన్న నిగ్రహం, నిండైన సామాజిక సాహిత్యచైతన్యం, నిర్భయంగా ముందు నడిచే నాయకత్వ లక్షణాలు, నిప్పులాంటి నిజాయితీ- అంతర్జాతీయంగా ఒకే వ్యక్తిని గుర్తుచేస్తుంటాయి. ఆయన ఫ్రెంచి రాజకీయ ఉద్యమకారుడు, అస్తిత్వవాదాన్ని బలోపేతం చేసిన తాత్వికుడు, నోబెల్ పురస్కారాన్ని (1964) తిరస్కరించిన సాహితీవేత్త జాన్‌పాల్ సార్త్ర్ వీరిద్దరి వ్యక్తిత్వాలమీద ఎవరైనా తులనాత్మక పరిశోధనచేస్తే బాగుంటుంది.

ఎమర్జెన్సీ చీకటిరోజులు. మెదక్‌జిల్లా సదాశివపేట రామాలయంలో జిల్లాస్థాయి సాహిత్య సభలు జరుగుతున్నాయి. కాళోజీ వచ్చారు. 'ఇక్కడ లాడ్జీలు లేవు. ఎవరింట్లోనైనా బస ఏర్పాటు చేస్తాను' అన్నారు ప్రధాన నిర్వాహకులు రంగకృష్ణమాచార్యులు.

'వద్దు వద్దు. ఈ గుడిలో మిగతా మిత్రులతో పాటు ఉంటా. శ్రమ తీసుకోవద్దు' అన్నారు కాళోజీ. అన్నట్టుగానే రెండురోజులపాటు ఉన్నారు. ఆ సభల్లో ఒక సెషన్‌కు అధ్యక్షత వహిస్తూ- 'నిజం మాట్లాడితే ఎవరికో ఎక్కడో

మిరపకాయ పెట్టినట్టుండే చీకటి దినాలు దాపురించినై. కవులు, రచయితలు నిజం చెప్పకపోతే ఎవరు చెప్తరు?' అంటూ కాళోజీ తన ఉపన్యాసం ప్రారంభించారు. పెద్ద పెద్ద పత్రికలు, ప్రజాస్వామ్యవాదులు మౌనం వహించిన ఘట్టంలో ప్రజలకు ప్రాథమిక హక్కులను గుర్తుచేసిన కంఠస్వరమది.

పందొమ్మిదివందల ఎనభై దశకం తొలిరోజుల్లో హైదరాబాద్‌లో జాతీయస్థాయి మానవహక్కుల సభలు జరిగాయి. దేశంలో పలుప్రాంతాల నుంచి పేరున్న ఉద్యమకారులు, రచయితలు, ప్రముఖ పాత్రికేయులు వేలాదిగా హాజరయ్యారు. జస్టిస్ తార్కుండే, బిజి వర్గీస్, ఎం.వి. రామమూర్తి, అరుణ్‌శౌరీ హాజరైనట్టు గుర్తు. ఆ సభలకు కాళోజీ అధ్యక్షత వహించి, పదికాలాలపాటు గుర్తుంచుకునే విధంగా నిర్వహించారు. సరళ ఆంగ్లంలో ధారాళంగా కాళోజీ ఉపన్యసించటాన్ని ఈ వ్యాసకర్త మొదటిసారి విన్నదీ, చూసిందీ అక్కడే.

అంతకుముందు సంవత్సరాల్లో జరిగిన మరో రెండు సంఘటనలను కాళోజీ సన్నిహితుడు, కవి వి.ఆర్. విద్యార్థి తెలియజేశారు. ప్రముఖ పార్లమెంటేరియన్, న్యూఏజ్ సంపాదకుడు భూపేశ్ గుప్తా హైదరాబాద్‌లో ఒక సభలో మాట్లాడుతున్నారు. ఆ పత్రిక చందా రూ. 25 లు కట్టి కాళోజీ తన పేరును రాయించారు. ప్రేక్షకులలో కాళోజీ ఉన్నట్టు తెలుసుకున్న భూపేశ్ గుప్తా ఆయనను వేదికపైకి ఆహ్వానించారు. ఆ సందర్భంలో కూడా కాళోజీ సరళ ఆంగ్లంలో సాధికారికంగా ఉపన్యసించి, భూపేశ్ గుప్తా సేవలను శ్లాఘించారు.

నిజాం కాలేజీ ప్రాంగణంలో జరిగిన ఒక సభకు ముస్లింలలో ఒక తెగకు చెందిన మత సంస్కరణవాది అస్గరలీ ఇంజనీర్ హాజరయ్యారు. ఆ సెషన్ చివర ఆయన ప్రసంగిస్తున్నప్పుడు - మొన్న 'లజ్జ' రచయిత్రి తస్లీమా మీద దాడిచేసినట్లే - ఛాందసవాదులు దాడిచేయటమేకాక, కత్తితో ఆయన మెడ కిందిభాగంలో గాయపరిచారు. సభాసదులంతా భయభ్రాంతులై పారిపోయారు. కాళోజీ తన ఉత్తరీయాన్ని వి.ఆర్. విద్యార్థి వైపు విసిరేసి 'ముందు నెత్తురు పోకుండా ఆపు' అని అరిచి, తానూ పరిగెత్తుకుంటూ వేదిక ఎక్కారు. విద్యార్థి ఆ ఉత్తరీయాన్ని గాయం దగ్గర ఒత్తిపట్టి రక్తాన్ని ఆపగలిగారు. కాళోజీ ఇతర మిత్రుల సహాయంతో అస్గరలీ ఇంజనీర్‌ను ఆసుపత్రిలో చేర్పించారు. ఆ మరునాడు నిజాం కాలేజీలో మత ఛాందసవాదాన్ని ఖండించటానికి గాను ప్రొఫెసర్ సత్యనారాయణ సింగ్, ప్రొఫెసర్ కేశవరావు జాదవ్, ఎం.టి. ఖాన్, కాళోజీల ఆధ్వర్యంలో సభ జరిగింది. వైద్య సలహాను ఖాతరు చేయకుండా మెడకట్టుతో అస్గరలీ ఇంజనీర్ సభకు హాజరై తన మత సంస్కరణ భావాలను తిరిగి ఎలుగెత్తి చాటటం విశేషం.

కవులు కళాకారులకు కాళోజీ ఇల్లు ఒక వేదిక. అన్నగారైన పెద కాళోజీ అండదండలతో ఇంటిని ధర్మసత్రంగా నిర్వహించారు. ఆంధ్ర మహాసభల కాలంలో సంఘసంస్కరణలో భాగంగా సహపంక్తి భోజనాలు ఏర్పాటు చేశారట! ఆ సంస్కారం ఎక్కడికి పోతుంది? ఒకసారి వారింట్లో మిత్రమండలి సమావేశాలు జరిగిన తర్వాత మేమంతా భోజనాలకు ఎదురు చూస్తున్నాం. ఈలోగా ఎవరెవరో తమ సభలకు ఆహ్వానిస్తూ రాసిన ఉత్తరాలకు కాళోజీ జవాబులు రాయించారు. కవర్లు అంటించడానికి జిగురు లేదు. అక్కడున్న ఒక యువకవిని ఉద్దేశించి, 'వంటింట్లకు పొయ్యి, అన్నం ఉడికిందేమో చూడు. ఉడికితే నాల్గు మెతుకులు తెచ్చి అంటించి డబ్బాలో ఏసెయ్యి' అన్నారు. అంత సామాన్యంగా ఉండేది వారి వ్యవహారసరళి.

ఏదైనా సభకు హాజరు కావటనికి కాళోజీకి ఆహ్వానం అక్కరలేదు. వేదికమీద అధ్యక్షపదవో, ఆవిష్కర్త గౌరవమో అవసరం లేదు. సభకు విలువ ఉందనిపిస్తే వచ్చి ప్రేక్షకులలో కూర్చునేవారు. వక్తల ఉపన్యాసాలను ఏకాగ్రతతో వినేవారు. సభ మధ్యన వేరేపని పడితే, గౌరవనీయులైనవారు మాట్లాడేదాకా ఉండి వెళ్ళిపోయేవారు. ఒక సభకు నార్ల వెంకటేశ్వరరావు ప్రధాన అతిథిగా హాజరయ్యారు. ఆ సమయంలోనే కాళోజీ మరో కార్యక్రమానికి హాజరుకావలసి వచ్చింది. 'నార్లవారు మహనీయులు. వారు చెప్పేది విన్నంకనే వెల్దాం' అన్నారు మిత్రులతో.

వరంగల్లులో సి.కె.ఎం. కాలేజీ వంటి అనేక విద్యాసంస్థలు స్థాపించిన చందా కాంతయ్య శ్రేష్ఠిగారంటే కాళోజీకి ఎనలేని గౌరవం. ఆయన ఎక్కడైనా తారసపడితే తానే ముందుగా నమస్కరించి పలకరించేవారు. ఒక కవి 'కాళోజీ ఒక కాలేజీ' అంటూ కవిత చదివితే 'వ్యక్తి పూజ మంచిది కా'దని తీవ్రంగానే మందలించారు.

గుంటూరులో ఒక సభకు వెళ్ళినప్పుడు, సుప్రసిద్ధ విమర్శకులు కడియాల రామమోహన్‌రాయ్ ఇంటికి వెళ్ళారు కాళోజీ. వీరి పెద్దపెద్ద మీసాలు చూసి రాయ్‌గారి కొడుకు 'ఎన్నాళ్ళ నుంచి పెంచుతున్నావు తాతా మీసాల్ని' అని అడిగాడు. 'నేను పెంచలేదురా కొరగలేదు అంతే' అన్నారు - గుబురు మీసాల వెనుక చిరునవ్వుతో కాళోజీ.

నాగార్జునసాగర్‌లో ప్రతిఏటా డా॥ నోముల సత్యనారాయణ పర్యవేక్షణలో సుప్రసిద్ధ చిత్రకారుడు 'దాసి' సుదర్శన్ నిర్వహించే గురజాడ జయంతి సభలకు ఒక యేడు **(1994)** కాళోజీ ముఖ్య అతిథి. చేరా అధ్యక్షులు. సుదర్శన్ సతీమణి

కాళోజీ కోసం వేడినీళ్ళు సిద్ధంచేశారు. చలి విపరీతంగా ఉంది. 'నేను ఇయాల చస్తె స్నానం చెయ్యి' అన్నారు కాళోజీ చిన్నపిల్లవాడిలా.

'స్నానం లేకుంటె మానె, కాళ్ళుజేతులు కడుక్కోయె' అన్నాడు 'అమ్మకవి' డొంకెన శ్రీశైలం.

'నాకేమన్నయితె దవఖానకు తీస్కపోతవారా?' అడిగారు కాళన్న. 'దవఖాననే నీ దగ్గరికి తెస్తమే' అన్నాడు డొంకెన.

నవ్వులతో వాతావరణం చిరువేడెక్కిన తర్వాత కాళోజీ ప్రక్షాళన కార్యక్రమం పూర్తయింది.

కోస్తా, రాయలసీమ మిత్రులకు కూడా కాళోజీ తన ప్రత్యేక రాష్ట్ర డిమాండ్‌ను వినిపించే వారు. ఆ ప్రాంతాలలో జరిగిన సభల్లో అంశాలవారీగా తన వాదాన్ని వివరించేవారు. కాళోజీతో విభేదించినవారున్నారు. రెండు రాష్ట్రాలు ఏర్పడితే ముప్పేమిటంట- అని అనుకున్న వారున్నారు. ఈ సందర్భంలో విఖ్యాత రచయిత కిషన్‌చందర్ తన ఆత్మకథలో పేర్కొన్న సంఘటనను ప్రస్తావించటం అప్రస్తుతం కాదనుకుంటా. భారత్ విభజన జరిగి మత ప్రాతిపదికన పాకిస్థాన్ ఏర్పడి తీరాలని మహమ్మదాలీ జిన్నా ప్రచారోద్యమం నిర్వహిస్తున్న రోజులు. లాహోర్‌లో జరిగిన బహిరంగసభకు గాంధీ శిష్యుడుగా పేరుపొందిన ముస్లింనేత ఒకాయన హాజరయ్యాడు. ఆయన్ని చూడగానే అక్కడి జనం రెచ్చిపోయి 'గాంధీ ముర్దాబాద్' అని నినాదాలు చేయటం మొదలు పెట్టారు. అనుకోనిదేమైనా జరుగుతుందేమోనని భయపడ్డ నిర్వాహకులు ఆ నేతను వేదికపైకి తీసుకుపోయి మాట్లాడమని కోరారు. ఆ నాయకుడు జిన్నాకి సలాం చేసి వాళ్ళ భావాలను సమర్థిస్తున్నట్టుగా ఉపన్యాసం ప్రారంభించి, ఉర్దూ కవిత్వచరణాలతో ఆహ్లాద పరిచి, క్రమంగా తన వాదానికి తర్కశక్తితో పదునుపెట్టి, మానవీయ కోణంతో ఉద్రేకాలు పెల్లుబికినచోట ప్రేమాభిమానాలు పూయించి, 'గాంధీ జిందాబాద్' అని అదే జనంతో నినాదాలు చేయించి వేదిక దిగాడట! ఆ సంఘటన వర్ణించి "గొప్ప వక్తృత్వశక్తి ఒక ప్రమాదకరమైన కళ సుమా" అంటాడు కిషన్‌చందర్. పాకిస్థాన్ కోరేవాళ్ళ దృష్టిలో పైది ప్రమాదకరమైన కళకాకపోదు. ప్రమాదకరమైన కళగా కాక, చైతన్యశీలమైన వక్తృత్వశక్తి ఉన్న నాయకుడు కాళోజీ.

1970 ప్రాంతాల్లో కరీంనగర్‌జిల్లా హుజూరాబాద్ జూనియర్ కళాశాల మైదానంలో తెలంగాణావాదులు ఒక సభ పెట్టారు. కాళోజీ తన కవిత్వచరణాలు, వాటి వ్యాఖ్యానం, జాతీయ అంతర్జాతీయ సంఘటనల ప్రస్తావన, తెలంగాణాకు

ద్రోహం చేసిన నాయకులమీద వ్యంగ్యాస్త్రాలు, తన అనుభవాలు, యువకుల నిరుద్యోగం, నిరుపేదల కడగండ్లు - వీటన్నిటినీ తన కన్నీళ్ళతో కలగలిపి ప్రత్యేక తెలంగాణా పటాన్ని ప్రేక్షకుల హృదయాలమీద ముద్రించారు!

'ఆచరణలో రాజ్యాంగ అసంబద్ధతమీద కాళోజీ చెప్పగలిగినట్టుగా మరెవరూ చెప్పలేరు' అన్నది ఆయనను సన్నిహితంగా చూసిన వరవరరావు అభిప్రాయం. రాజ్యాంగేతర శక్తులనుంచి దశాబ్దాలుగా తెలంగాణా ఎదుర్కొంటున్న అణచివేత, వివక్షలమీద మాట్లాడటానికి కాళోజీని మించిన నాయకుడు లేడు.

'కాళోజీది ప్రజాకవిత్వం. 'అన్నపురాసులు ఒకచోట- ఆకలి మంటలు ఒకచోట' అన్న పంక్తులు విన్న సామాన్యుడు కూడా ఇలాంటి భావం తనకూ స్ఫురించిందని అనుకుంటాడు. ఇట్లా అనిపించే కవిత్వమే కాళన్న రాశాడు. అందుకే ఆయన 'ప్రజాకవి' అన్నది నవీన్ అభిప్రాయం. వర్గదోపిడీ కూడా పై చరణాల్లో అప్రయత్నంగానే వ్యక్తమైంది.

"పాక్షికంగా గేయలక్షణం, కొంత జానపదరీతి, మరికొంత వ్యంగ్యం వీటన్నింటితోపాటు- తెలంగాణా మాండలిక తేజస్సు, రాజకీయాలను ప్రజాకీయాలుగా మార్చే గాంధీ తపస్సు" వీటన్నింటి సమాహారమే కాళోజీ కవిత్వం.

తెలుగు భాషమీద, సంస్కృతిమీద జరుగుతున్న బహుముఖ దాడి కాళోజీని మరింత కలవర పరిచింది. వీటిని ప్రస్తావించకుండా వారు చేసిన ఉపన్యాసంగాని, రాసిన వ్యాసంగాని లేదు. తెలంగాణా అంతటా- ముగ్గులు, పూలు, ఆటా, పాటా కలగలిసే కతలు, వెతలు, శుభపరంపరలిచ్చే వ్రతాలు వీటితో వెల్లివిరిసే బతుకమ్మ పండుగను గూర్చి, 'బతుకుతల్లీ బతుకు, నిండు నూరేండ్లు చల్లగా బతుకు' అని దీవించే పండగను గూర్చి, ప్రపంచంలో మరెక్కడాలేని ఈ ప్రత్యేకమైన పర్వాన్నిగూర్చి కాళోజీ ఉద్వేగంతో ఉపన్యసిస్తుంటే ఊపిరి బిగపట్టి వినవలసిందే.

కాళన్న స్ఫూర్తితో ఎందరో తమ్ముళ్ళు, చెల్లెండ్లు తెలంగాణా ఇతివృత్తంగా కొత్త బతుకమ్మ పాటలు సృష్టించారు. చేవగల ప్రతిమాటలో, జీవమున్న ప్రతిపాటలో సాకారంకాని ఒక స్వప్నంకోసం కాళోజీ బతుకుతూనే ఉంటారు.

*- 'సూర్య' 12 నవంబర్, 2007*

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=1828**

* * *